News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :16 | ఖమ్మం | గురువారం మార్చి 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# భాజపాకే పట్టాభిషేకం

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం
- 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపు
- రెండో ప్రాధాన్య ఓట్లతో తేలిన ఫలితం
- సిటింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్
- గట్టి పోటీ ఇచ్చిన బీఎస్పీ అభ్యర్థి



ఉత్కంఠ భరితంగా సాగిన శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో భాజపా విజయం సాధించింది. ఉమ్మడి కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆ పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో జయకేతనం ఎగురవేశారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలింది. ఇక్కడ కాంగ్రెస్ తన సిటింగ్ సీటును కోల్పోయింది. ఇప్పటికే ఈ నెల 3న వెలువడిన ఫలితాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా భాజపా మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు ఎమ్మెల్సీ స్థానాలను భాజపా తన ఖాతాలో వేసుకున్నట్లైంది. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ మైదానంలో లెక్కింపు జరిగింది.

వివరాలు 2లో..



# గీత దాటొద్దు

## అంతర్గత విషయాలు బయట మాట్లాడొద్దు

- అంతర్గత విషయాలు బయట మాట్లాడొద్దు
- నా పనితీరు నచ్చకుంటే రాహుల్ కు ఫిర్యాదు చేయండి
- నివేదికలు ఇవ్వకపోయినా పని తీరు తెలిసిపోతుంది
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్



పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది

వివరాలు 2లో..

# యుద్ధానికి సిద్ధమే..

## ట్రంప్ తీరుపై చైనా రియాక్షన్



ట్రంప్ తారీఫ్ ప్రకటనలపై సీరియస్‌గానే తీసుకుంది.. అమెరి కా యుద్ధానికి సిద్ధమవుతోందని ఆరోపిస్తోంది.. అదే గనక జరిగితే మేం కూడా యుద్ధానికి సిద్ధం అని ప్రకటించింది. ఇదే విషయంపై అమెరికాలోని చైనా ఎంబసీ సంచలన పోస్టును షేర్ చేసింది. యుద్ధానికి మేం సిద్ధం అందులో రాసింది. ట్రంప్ నుంచి టారిఫ్ పెంపు ప్రకటన వచ్చిన వెంటనే

వివరాలు 2లో..

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ప్రకటించిన పవన్ కల్యాణ్

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న నాగబాబు
- నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన చంద్రబాబు
- నాగబాబు మంత్రి కావడం ఇక లాంఛనమే

వివరాలు 2లో..



# భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలి..

## 2028లో బీసీ నేత సీఎం కావడం ఖాయం: తీన్మార్ మల్లన్న



- తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ భ్రమపడుతున్నారన్న మల్లన్న
- కులగణనపై రేవంత్ తో తాను చర్చకు సిద్ధమని వ్యాఖ్య
- కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్న

వివరాలు 2లో..

# పునర్విభజన.. ప్రస్తుతానికి ఊహాజనితం

- సందర్భం వచ్చినప్పుడు మాట్లాడతా
- ఢిల్లీలో విలేకర్లతో చంద్రబాబు



కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనకు సిద్ధమవుతోంది, దానివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, త్రిభాషా విధానం ద్వారా హిందీని రుద్దడం ఆపేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేస్తున్న వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచితూచి స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అన్నది ప్రస్తుతానికి ఊహాజనితమేనన్నారు. దేశంలో జనాభా పెరగాల్సిన అవసరం ఉందని చర్చ ప్రారంభించిన తొలి వ్యక్తిని తానేనని, దేశ భవిష్యత్తు అవసరాలు, మానవాళి మనుగడ కోసం అధిక జనాభాను ప్రోత్సహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప ఎలాంటి రాజకీయాలు లేవని చెప్పారు. బుధవారం ఇక్కడ జరిగిన విలేకర్ల సమావేశంలో

వివరాలు 2లో..

# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ



- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ మీడియా సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదని ఆగ్రహం
- అందుకే మీడియా ముందుకు వచ్చామన్న మాజీ సీఎం
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదని ఎద్దేవా
- ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా అంటూ విమర్శ

వివరాలు 2లో..

# అంతా అబద్ధం.. కాళేశ్వరం ఆపాలని చంద్రబాబు లేఖ రాశారు



సిద్దిపేట: ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు తనకు రెండు కళ్ల లాంటివని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలో

వివరాలు 2లో..

# తీన్మార్ మల్లన్నవి గాలి మాటలు

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి, వీహెచ్ స్పందన
- గాలి మాటలు మాట్లాడితే కుదరదన్న జానారెడ్డి
- ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నానని వెల్లడి
- మల్లన్న అంశంతో తనకు సంబంధం లేదన్న వీహెచ్




తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేశారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రం తగ్గలేదు.

వివరాలు 2లో..

# ఏకగ్రీవమా..ఎన్నికలా?

- 20 మంది ఎమ్మెల్యేలకు ఒక ఎమ్మెల్సీ పదవి
- కాంగ్రెస్ కు నికరంగా వచ్చేది మూడు
- ఆ 10 మంది ఎమ్మెల్యేలు విప్ ధిక్కరిస్తేనే మరోటి
- బీఆర్ఎస్ రెండు గెలవాలన్నా వాళ్ల ఓట్లే కీలకం
- దీంతోపాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేల సపోర్ట్ మస్ట్
- విప్ ధిక్కరిస్తే వాళ్ల ఎమ్మెల్యే పదవులకే ఎసరు

వివరాలు 2లో..






# పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?

- పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు
- జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్
- అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు

వివరాలు 2లో..

# గీత దాటొద్దు..

- మొదటి పేజి తరువాయి
ఎవరనేది కూడా తెలుస్తుందం టూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమ యం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయ ట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్‌కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతు న్నాయి. తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదం టూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్‌మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

# ఏకగ్రీవమా..ఎన్నికలా?

కాంగ్రెస్ 65, సీపీఐ01, ఎంఐఎం07,బీజేపీ 08, బీఆర్ఎస్(38%-10)=% 28 ఇది తెలంణాలో ఎమ్మెల్యేల సంఖ్య. పార్టీ మారిన ఎమ్మెల్యేలు 10 మంది..దీంతో బీఆర్ఎస్ కు నికరంగా ఉన్నది 28 మంది శాసన సభ్యులే.

ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక ఏకగ్రీవమవుతుందా..? లేదా ఎన్నికలు జరుగుతాయా.? అన్నది హాట్ టాపిక్ గా మారింది. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ అంశం ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలోని ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఈసీ ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో కాంగ్రెస్ మూడు స్థానాలను సునాయసంగా గెలుచుకుంటుంది. మరో స్థానం విషయంలో పేచీ ఏర్పడింది. ఈ స్థానాన్ని అటు ఎంఐఎం, ఇటు సీపీఐ ఆశిస్తున్నాయి. కాంగ్రెస్ కు ఉన్న బలానికి వీళ్ల సీట్లు తోడైనా.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పనిసరి కానున్నాయి. అయితే ఆ ఒక్క సీటు ఎన్నిక అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటిలెక్క ప్రకారం ఒక ఎమ్మెల్సీ సీటుకు 20 మంది ఎంఎల్ఏలు ఓట్లేయాలి. అసెంబ్లీ లెక్కల ప్రకారం కాంగ్రెస్‌సీపీఐ కలిసి 66 మంది ఎంఎల్ఏలున్నారు. బీఆర్ఎస్ కు 38 మంది ఎంఎల్ఏలున్నారు. బీజేపీకి 8, ఎంఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేల బలముంది. కాంగ్రెస్ కు ఉన్న 65 మంది ఎంఎల్ఏల బలం ఆధారంగా మూడు పదవులు పక్కాగా వస్తాయి. బీఆర్ఎస్ కు ఉన్న 38 మంది ఎంఎల్ఏల ప్రకారం ఒక్కసీటు ఖాయం. బీఆర్ఎస్ 20 మంది ఎంఎల్ఏల ఓట్లు పోను ఇంకా 18 మంది ఎంఎల్ఏల ఓట్లు అదనంగా ఉంటాయి. బీఆర్ఎస్ రెండు సీట్లు గెలవాలంటే మరో ఇద్దరు ఎమ్మెల్యేల బలం అవసరం. కాంగ్రెస్ లో 60 మంది ఎంఎల్ఏలు ఓట్లు వేయగా ఇంకా ఐదుఓట్లు మిగులుంటాయి. సీపీఐ ఒక్క ఓటును కూడా కలిపితే మిగులు ఓట్లు 6 అవుతాయి. ఇక ఎంఐఎం ఏడుగురు ఎంఎల్ఏల ఓట్లను కూడా కలుపుకుంటే 13 ఓట్లవుతాయి.
అయినా ఏడుగురు ఎమ్మెల్యేల బలం తక్కువగా ఉంటుంది. ఈ లెక్కన కాంగ్రెస్ నాలుగో సీటు గెలవాలంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఓట్లు తప్పక అవసరం అవుతాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం బలం 38 మంది అయితే.. రెండో స్థానం కోసం ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపితే ఎన్నిక అనివార్యం అవుతుంది. కాంగ్రెస్ కు నాలుగు సీట్లు ఎందుకు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే పరిస్థితి ఎన్నికల దాకా వెళ్తుంది.

**ఆ పది మంది ఓట్లే కీలకం**
బీఆర్ఎస్ ఇద్దరితో నామినేషన్లు వేయించిన తర్వాత ఎన్నిక అనివార్యమైతే అప్పుడు 38 మంది ఎంఎల్ఏలకు విప్ జారీచేస్తుంది. విప్ జారీ చేస్తే పార్టీ తరపున పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు కచ్చితంగా పార్టీ ఎమ్మెల్యేలందరూ ఓట్లు వేయాల్సిందే. ఒకవేళ ఎవరైనా విప్ ను ధిక్కరించి క్రాస్ ఓటింగ్ చేస్తే అప్పుడు ఆ ఎంఎల్ఏపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ పార్టీ లేఖ రాస్తుంది. స్పీకర్ స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తుంది.
ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని బీఆర్ఎస్ వేసిన పిటిషన్లు సుప్రీం కోర్టు విచారణలో ఉన్నాయి. ఈ తరుణంలో విప్ ధిక్కారం అంశం బీఆర్ఎస్ కు ప్రధాన అస్త్రంగా మారనుంది.

# భాజపాకే పట్టాభిషేకం

- మొదటి పేజి తరువాయి
సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ప్రక్రియ బుధవారం రాత్రి 9 గంటలకు ముగిసింది. ఈ స్థానంలో మొత్తం 56 మంది బరిలో నిలిచారు.

**హోరాహోరీ పోరులో..**
మొదటి ప్రాధాన్య ఓట్ల సాధనలో భాజపా, కాంగ్రెస్‌ల మధ్య హోరాహోరీ పోరు నడిచింది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టిపోటీనిచ్చారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం భాజపా అభ్యర్థి అంజిరెడ్డి 98,637 ఓట్లు సాధించగా, నరేందర్‌రెడ్డి 93,531 ఓట్లు పొందారు. మొత్తం 3,55,159 మంది ఓటర్లుండగా గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 2,52,029 మంది ఓటేశారు. లెక్కింపు సమయంలో 28,686 ఓట్లు చెల్లలేదు. మిగిలిన 2,23,343 ఓట్ల నుంచి గెలుపు కోటాను 1,11,672గా అధికారులు నిర్ణయించారు. మొత్తం 11 రౌండ్లలో లెక్కింపు కొనసాగగా తొలి రౌండ్ నుంచి భాజపా అభ్యర్థి ఆధిక్యం ప్రదర్శించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది రౌండ్లలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కొంత ఆధిక్యం పొందినా మిగతా రౌండ్లలో అంజిరెడ్డి దూసుకెళ్లారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ముగిసే సమయానికి 75,675 ఓట్లతో భాజపా మొదటి స్థానంలో ఉండగా 70,565 ఓట్లతో కాంగ్రెస్, 60,419 ఓట్లతో బీఎస్పీ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

**వరుసగా ఎలిమినేట్ చేస్తూ..**
గెలుపు కోటాను చేరాలంటే రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించాల్సి వచ్చింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి వీటి లెక్కింపు ప్రారంభించి రాత్రి 9 గంటలకు పూర్తి చేశారు. తక్కువ ఓట్లు పొందిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ చేపట్టారు. ఇలా 53 మందిని ఎలిమినేట్ చేశారు. మూడోస్థానంలో ఉన్న బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వరకు వారు సాధించిన ఓట్లలో రెండో ప్రాధాన్య ఓట్లను గణించారు. ప్రసన్న హరికృష్ణకు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్య ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి ఒకింత పైచేయి సాధించినా మొత్తంగా భాజపా అభ్యర్థి 5,106 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. దీంతో భాజపా అభ్యర్థి గెలుపు ఖరారైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాజపా శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు.

**కంటతడి పెట్టిన కాంగ్రెస్ అభ్యర్థి**
ఫలితాల్లో చేదు అనుభవంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి లెక్కింపు కేంద్రం నుంచి కంటతడి పెడుతూ బయటకు వెళ్లిపోయారు. బీఎస్పీ అభ్యర్థి ఎలిమినేషన్ అనంతరం ఆయన రిటర్నింగ్ అధికారితో మాట్లాడుతూ ఓట్ల పరంగా అతి సమీపంలో ఉన్నానని.. మూడో ప్రాధాన్య ఓట్లను లెక్కించాలని కోరారు. నిబంధనల ప్రకారం ద్వితీయ స్థానంలో ఉన్న వారిని ఎలిమినేట్ చేసి ఆ ఓట్లను లెక్కిస్తామని.. అందులో నిర్ణీత కోటా ఓట్లు రాకుంటే ఎన్నికల సంఘం ఆదేశాలకనుగుణంగా నడుచుకుంటామని అధికారిణి సమాధానమిచ్చారు. దీంతో ఓటమి ఖాయమని భావించిన నరేందర్‌రెడ్డి కంటతడి పెట్టుకుని బయటకు వచ్చేశారు.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అంజిరెడ్డి 1978లో మొదట ఆర్ఎస్ఎస్‌లో, తర్వాత ఏబీవీపీలో చేరి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారు. 1993లో ఎస్సార్ ఇండస్ట్రీని స్థాపించారు. ఎస్సార్ ట్రస్టు పేరిట విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ బడులు, కళాశాలల్లో తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు ఆర్థికంగా తోడ్పాటునిచ్చారు. 2009 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన 2014లో పటాన్‌చెరు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిగా గెలిచి శాసనమండలిలో అడుగు పెట్టబోతున్నారు. అంజిరెడ్డి సతీమణి గోదావరి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

# పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర్ణయించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు.

# ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?

- మొదటి పేజి తరువాయి
అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈరోజు తాడేపల్లిలోని తమ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టో హామీలపై అడిగితే వారి నుంచి సమాధానం రావడం లేదు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా" అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని జగన్ తెలిపారు. అలాగే ఏపీసీఓఎస్ ద్వారా 96,000 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ విలీనం ద్వారా 58,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 6.31 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జాబ్స్ ఇచ్చామని మాజీ సీఎం వివరించారు.

# పునర్విభజన.. ప్రస్తుతానికి ఊహాజనితం

- మొదటి పేజి తరువాయి
జాతీయ మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు చంద్రబాబు ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

**ఇప్పుడు జనాభా నియంత్రణ పనికిరాదు**
'ఇప్పుడున్న పరిస్థితుల్లో జనాభా నియంత్రణ పనికిరాదు. ఎక్కువ ఆదాయం వస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ పిల్లలు వద్దనుకుంటారు. దీనివల్ల ఇప్పుడు ప్రపంచదేశాలు మానవవనరుల నిర్వహణలో విఫలమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు ఈ తప్పును పసిగట్టి జనాభా పెరుగుదలను ప్రోత్సహించాలి. జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాలను శిక్షించకుండా, ఎక్కువ సంతానం వైపు వెళ్లడానికి ప్రోత్సాహకాలు అందించాలి. అందుకే మేం త్వరలో 'తల్లికి వందనం' పేరుతో ఎంతమంది పిల్లలున్నా వారి చదువుకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఇవ్వబోతున్నాం. ప్రభుత్వాలు ఇప్పుడే ఈ విధానాన్ని ప్రోత్సహించాలి. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాల సెంటిమెంట్‌ను ఎలా కాపాడాలన్నదానిపై మేం కసరత్తు చేస్తాం. దాంతో సంబంధం లేకుండా జనాభా పెరుగుదలను ప్రోత్సహించాలి. జనాభా పెరుగుదలను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టొద్దు. ఇవి రెండూ భిన్నమైన అంశాలు. నేను కేవలం జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జనాభాను ప్రోత్సహించాలని చెబుతున్నా' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్ని భాషలను ప్రోత్సహించినా ఫర్వాలేదు**
'దేశంలో ఎన్ని భాషలను ప్రోత్సహించినా ఫర్వాలేదు. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంగ్లిష్ తప్ప మరో భాష ఉండకూడదన్న విధానాన్ని అనుసరించింది. భాష అన్నది కేవలం మాట్లాడేందుకు సాధనం మాత్రమే, మాతృభాష ద్వారానే విజ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని మా అభిప్రాయం. మేం త్వరలో మా విశ్వవిద్యాలయాల్లో
పది విదేశీ భాషలను ప్రవేశపెట్టాలనుకుంటున్నాం. వాటిని నేర్చుకొని ఇష్టం వచ్చిన చోటకు వెళ్లి పనిచేసే అవకాశం కల్పిస్తాం. మాతృభాషగా తెలుగు, అంతర్జాతీయ భాషగా ఇంగ్లిష్, దేశంలో అత్యధిక మందితో మాట్లాడేందుకు హిందీ నేర్చుకోవడంలో తప్పు లేదు. తమిళనాడువాసులు ఇప్పుడు విదేశాలకు వెళ్లి అద్భుతంగా రాణిస్తున్నారు. గూగుల్ సీఈఓ తమిళనాడువారే. ఒకప్పుడు సివిల్ సర్వీసెస్ కోసం వచ్చే తమిళనాడువాసులు ఇప్పుడు అది మానేసి విదేశాలకు వెళ్తున్నారు. ఇప్పుడు బిహార్‌వాళ్లు ఎక్కువగా సివిల్స్‌కు వస్తున్నారు. భవిష్యత్తులో బిహారీలు కూడా ఇది మానేసి ఇతర సేవలకు వెళ్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తీన్మార్ మల్లన్నవి గాలి మాటలు

- మొదటి పేజి తరువాయి
మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ... గాలి మాటలు మాట్లాడితే కుదరదని చెప్పారు. తప్పు చేసిన వాడిని కూడా క్షమించే గుణం తనదని... తనను తిట్టినా పట్టించుకోనని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని... పాలన చేసే వారు అడిగితేనే తాను సలహాలు ఇస్తానని చెప్పారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని తెలిపారు. మరో సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న అంశంతో తనకు సంబంధం లేదని చెప్పారు. ఆ అంశాన్ని పార్టీ నాయకత్వం చూసుకుంటుందని అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు చెప్పానని తెలిపారు.

## భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలి..

చైనా ఎంబసీ ఈ మేసేజ్‌ను పోస్ట్ చేసింది. మేం దేనిలో తక్కువ కాదు.. అమెరికా కోరుకుంటే మేం యుద్ధానికైనా సిద్దంగా ఉన్నామని కుండబద్దలు కొట్టింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి తనను రేవంత్ సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందననే భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తామని చెప్పారు. రేవంత్ కు నచ్చకపోయినా...
2028లో బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారని చెప్పారు.
90 ఏళ్ల తర్వాత కులగణన చేస్తే చప్పట్లు కొట్టేవాడు ఒకడు కూడా లేడని అన్నారు. కులగణనపై రేవంత్ తో చర్చకు తాను సిద్ధమని చెప్పారు. పక్కనున్న వాళ్లు బానిసలుగా బతకాలనేది రేవంత్ వ్యక్తిత్వమని విమర్శించారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని మల్లన్న అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం... తనకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతలకు కాంగ్రెస్ లో స్వేచ్ఛ లేదని అన్నారు. పప్పు, బెల్లం మాదిరి రెడ్లు కార్పొరేషన్ పదవులను పంచుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని మల్లన్న ఆరోపించారు. చేవెళ్ల, మహబూబ్ నగర్, మల్కాజిగిరి ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకోవడానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. మహబూబ్ నగర్, మల్కాజిగిరి స్థానాల నుంచి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి... తనను గెలిపించారా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బలమైన కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. రేవంత్ కూర్చున్న ముఖ్యమంత్రి కుర్చీకి పునాది పడటానికి తానే కారణమని చెప్పారు.

## అంతా అబద్ధం.. కాళేశ్వరం ఆపాలని చంద్రబాబు లేఖ రాశారు

- మొదటి పేజి తరువాయి
బుధవారం (మార్చి 5) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ గురించి, కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని చంద్రబాబు అన్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని.. నిబంధనలకు విరుద్ధంగా ఏపీ 657 టీఎంసీల నీరు వాడుకుంటోందని తెలిపారు. సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి మాట్లాడలేడు.. అలాగే చంద్రబాబును ఎదిరించే దమ్ము ఆయనకు లేదు.. ఎందుకు అంటే బాబు రేవంత్ గురువు కాబట్టి అని హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ, చంద్రబాబు కలిసి తెలంగాణను దెబ్బ కొట్టారని.. ఇద్దరు కలిసి రాష్ట్రంలో పంటలకు, తాగునీటి కొరత తెచ్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ఎప్పుడు ఆపడానికి ప్రయత్నాలు చేయలేదని చంద్రబాబు చెప్పడం ఎంత వరకు సమంజసం..? కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ఇచ్చిన అనుమతులను నిలిపివేయాలని ఉత్తరం రాయలేదా..? అలాగే.. పాలమూరు, డిండి, కల్వకుర్తి ప్రాజెక్ట్ లకు అనుమతులు నిలిపివేయాలని గతంలో చంద్రబాబు కేంద్రాన్ని కోరలేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్ రావు.
ఇప్పుడు ఏమి తెలియనట్లు తెలంగాణ ప్రాజెక్టులను నేను ఎప్పుడూ వ్యతిరేకించలేదని చెప్తున్నారని చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాగ్ధా, సీతమ్మ, కాళేశ్వరం మూడో టీఎంసీకి అనుమతి ఇవ్వడం మీకు ఎలాంటి అభ్యంతరం లేదని కేంద్రానికి ఉత్తరం రాయండి.. అప్పుడు మీరన్నట్లుగా మీకు రెండు రాష్ట్రాలు సమానమని నమ్ముతామని అన్నారు. సమన్యాయం అని చెప్పుకుంటున్న చంద్రబాబు.. మొన్న కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ను తుక్కు కింద అమ్ముతుంటే ఎందుకు కేంద్రాన్ని ఆపమని అడగడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎలాగో చేత కాదు.. రెండు రాష్ట్రాలు రెండు కళ్లతో సమానమన్న మీరైన తెలంగాణ జరుగుతోన్న అన్యాయంపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.

## యుద్ధానికి సిద్ధమే.. ట్రంప్ తీరుపై చైనా రియాక్షన్

- మొదటి పేజి తరువాయి
అమెరికా నిజంగా అక్రమ వలసల సమస్య, డ్రగ్స్ నియంత్రణ సమస్యను పరిష్కరించాలనుకుంటే నేరుగా చైనాతో సంప్రదించాలి.. అలా కాకుండా తారిఫ్ లను పెంచడం ఏంటీ.. యూఎస్ కోరుకుంటున్నది యుద్ధమే అయితే అది తారిఫ్ వార్ కావచ్చు..ట్రేడ్ వార్ కావచ్చు ఇంకేదైనా కావచ్చు..మేం చివరి వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని %శ%లో మేసేజ్ షేర్ చేసింది. మరోవైపు చైనా విదేశాంగ మంత్రి కూడా ట్రంప్ తీరుపై తీవ్రంగానే స్పందించారు. చైనా దిగుమతులపై తారీఫ్ లను పెంచేందుకు అమెరికా అక్రమ వలసల సమస్యను ట్రంప్ ఓ సాకుగా చూపిస్తున్నారని అన్నారు. దేశం హక్కులు, ప్రయోజనాలను రక్షించుకునేందుకు మేం తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవే అని చెప్పారు. ఫెంటానిల్ సంక్షోభం పరిష్కారానికి మానవత్వం, అమెరికా ప్రజల పట్ల సద్భావనతో యూఎస్ కు సహాయం చేసేందుకు మేం చర్యలు చేపట్టాం.. దానిని గుర్తిం చకుండా చైనాపై నిందలు మోపడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలు పెంచుతూ చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు, బ్లాక్ మెయిల్ చేసేందుకు యత్నిస్తోందని అన్నా రు. యూఎస్ కు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు.. ఇలా అయితే యూఎస్ సమస్య పరిష్కారం కాదు.. ఇరు దేశాల మధ్య కౌంటర్ నార్కోటిక్ సహకారం దెబ్బతింటుందని అన్నారు. ట్రంప్ అధికారం చేపట్టాక చైనాపై సుంకాల యుద్దం మొదలు పెట్టారు. చైనా వస్తువులపై ఇప్పటికే ఉన్న 10 శాతం కంటే అదనంగా మరో 10 శాతం సుంకాలను ట్రంప్ ప్రభుత్వం విధించింది. కెనడా ,మెక్సికోలతో పాటు చైనాలో కూడా కొత్త టారిఫ్‌లు ప్రారంభమయ్యాయి.అయితే చైనా కూడా అమెరికాకు ధీటుగా దిగుమతి సుంకాలు పెంచేసింది.అమెరికానుంచి చైనాకు ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెం చింది. సోయాబీన్స్, మొక్కజొన్న నుంచిపాల ఉత్పత్తులు, గొడ్డు మాంసం వరకు వ్యవసాయ ఉత్పత్తులపై 10 శాతం,15 శాతం మధ్య అదనపు సుంకాలను విధిం చనున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ట్రంప్ తారీఫ్ ప్రకటనలపై చైనా సీరియస్ గానే తీసుకుంది.. అమెరికా యుద్దానికి సిద్ధమవుతోందని ఆరోపిస్తోంది.. అదే గనక జరిగితే మేం కూడా యుద్దానికి సిద్దం అని ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం (మార్చి5) అమెరికాలోని చైనా ఎంబసీ సంచలన పోస్టును షేర్ చేసింది. మేం దేనిలో తక్కువ కాదు.. అమెరికా కోరుకుంటే మేం యుద్ధానికైనా సిద్దంగా ఉన్నామని కుండబద్దలు కొట్టింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ప్రకటించిన పవన్ కల్యాణ్

జనసేన నాయకుడు కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడంలో ఫుల్ క్లారిటీ వచ్చింది. కూటమి అభ్యర్థిగా ఆయన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఆయన పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా ప్రకటించారు. తద్వారా నాగబాబు రాజ్యసభకు వెళతారని, కార్పొరేషన్ ఛైర్మన్ అవుతారని జరుగుతున్న ప్రచారానికి జనసేన ముగింపు పలికింది. నాగబాబు పేరును మంత్రిగా గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. కూటమికి అసెంబ్లీలో ఫుల్ మెజార్టీ ఉండటంతో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలను కూటమి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి.

# 31వ వార్డ్ టీడీపీ పార్టీ యువనాయకులు బత్తిన నవీన్ కుమార్ ఆర్థిక సాయం



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 05 : విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం, 31వ వార్డ్, బొడ్డునాయుడు తోటలో నివాసముంటున్న ఈశ్వరరావు అనే వ్యక్తి చెరుకురసం అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవలే అనారోగ్యంతో (లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కే జి హెచ్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న 31వ వార్డ్ తెలుగుదేశం పార్టీ యువనాయకులు బత్తిన నవీన్ కుమార్ వెంటనే స్పందించి ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి పండ్లు, చికిత్స కొరకు కొంత ఆర్థిక సహాయం చేసి తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారితో పాటు అర్జి శంకర్రావు, పల్లా నగేష్, యాసిన్, అర్జి రాజేష్, బత్తిన మణికంఠ, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి...

- క్వింటా మిర్చికి 30 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలి...
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో దామోదర్ రావు కి వినతి పత్రం సమర్పణ..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 05, భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపు మేరకు మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావుకి వినతి పత్రం.. అందజేశారు ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆదారిత రైతాంగం ఎక్కువగా ఉందని ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, కొండవీటి తమాషాయ్య, కావూరి సీతామహాలక్ష్మి. పితాని భానుప్రసాద్, మురలా డానియల్ ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కొలిపాక శివ ప్రియాంక, రాణి, తదితరులు పాల్గొన్నారు

# గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 05, భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం నేరుగా విద్యార్థులతో ముచ్చటించి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన ఫుడ్ అందించాలని సిబ్బందికి సూచించారు.
40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచింది ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి పిలుపునిచ్చారు.

# గుండెపోటుతో మరణించిన దేవరాజ్ కుటుంబానికి అండగా పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



సి కె న్యూస్ ప్రతినిధి: ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలం, కొకస్మన్నూర్ గ్రామానికి చెందిన దేవరాజ్ (40) అనే వ్యక్తి ఒక ప్రైవేట్ కాలేజీలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు అయితే అనుకోకుండా గుండెపోటు రావడంతో కాలేజీలో ఒకేసారి కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.
ఈ నేపథ్యంలో డా. పీటర్ నాయక్ లకావత్ కుటుంబముతో కలిసి కొకస్మన్నూర్ వెళ్లి దేవరాజ్ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి తన వంతుగా పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ పక్షాన ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కు ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరాజ్ భార్య పిల్లలతో మాట్లాడుతూ భయపడవద్దు ధైర్యంగా ఉండండి చదువుల విషయంలో ఎక్కడ కూడ వెనుకంజ వేయవద్దు ఎంతవరకు చదువుతారో చదవండి ఆర్థికంగా మీకు ఎప్పుడు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ పక్షాన సాధ్యమైనంత వరకు మా చేయూత మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మార్చ్ 05, జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయితే.. సమగ్ర అ భివృద్ధి మీ బాధ్యత అని టీఎన్జీవోస్ నాయకులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి మరియు విస్తరించడాని కి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరఫున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య మరియు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,కాకతీయ విశ్వవిద్యాలయం వారు ప్రకటించిన ఒకటి మూడు ఐదు సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో స్థానిక మదర్ తెరిసా విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. తృతీయ సంవత్సరం బీకాం విభాగం లో ఎన్ మానస మరియు కే ప్రశాంతి 8.40% బి జెడ్ సి తృతీయ సంవత్సరం నందు బి వెంకటలక్ష్మి 8.22% ఐ చంద్రమౌళిక 8.14% మొదటి సంవత్సరం బికాం విభాగం నందు ఎస్.కె షారుక్ పాషా 8.02% ఏ కీర్తన 7.98% ఎం రమ 7.86% సెకండ్ బి ఎస్ సి బి జెడ్ సి విభాగం నందు ఎస్ డి నేహా 7.82% బిఏ విభాగం నందు తృతీయ సంవత్సరం లో కే రాణి 7.71% మొదటి సంవత్సరం నందు కే సుజాత 7.56% బి ఎస్ సి ఎం విభాగం నందు మొదటి సంవత్సరం నందు రాణి 7.52% ద్వితీయ సంవత్సరం నందు బి యామిని 7.65% ఉత్తమ ఫలితాలు సాధించారు వారిని కళాశాల డైరెక్టర్ తోటమల్ల వెంకటరమణ ప్రిన్సిపాల్ బి నాగేశ్వరావు మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# కలెక్టర్ ను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య

- కలెక్టర్ కు మహిళా దినోత్సవ ఆహ్వానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత ఉమా దేవి లావణ్య పాల్గొన్నారు.

# భద్రాచలం మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులు పరిశీలించిన ఎం పీ పోరిక బలరాం నాయక్.

- శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం ఎం పీ పోరిక బలరాం నాయక్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 05, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పర్యటనలో భాగంగా భద్రాచలం మిథిలా స్టేడియం లో జరుగుతున్న పనులు పరిశీలించిన మహబూబాబాద్ పార్లమెంటు మెంబర్ పోరిక బలరాం నాయక్. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ప్రసాదం నిధులుతో చేపట్టిన మిథిలా స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాల ని వచ్చేనెల దక్షిణ భారతదేశంలోనే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం రాష్ట్రంలో ఘనమైన ఉత్సవం జరుగు సందర్భంగా ఈ యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు
ఈ పన్నుల యొక్క అలసత్వ వైఖరిని అధికారులకు ఫోన్ చేసి ఎందుకు నత్త నడక నడుస్తున్నాయి అనే విషయాన్ని తెలుసుకున్నారు, శ్రీ రామనవమిని కి పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు, శ్రీ సీతారామచంద్ర స్వామి కార్య నిర్వహణ అధికారి ఈవో ని దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలపై విషయాలు అడిగి తెలుసుకున్నారు.
అలాగే మల్కనగిరి నుండి పాండురంగాపురం వరకు వస్తున్న రైల్వే లైను,గోదావరి ఇవతల బాగాన భద్రాచలానికి అనుసంధానంగా ఉన్న ప్రాంతంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని భారతదేశ ప్రధానమంత్రి మోదీని కోరారు అని తెలియజేశారు.
అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అధి సంఖ్యలో వచ్చే విధంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ,
అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
అలాగే తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి అలాగే
పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు ఇవ్వాలని ఈ ప్రాంత ఎంపీగా వారి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర నరసింహారావు, చింతిరేల రవికుమార్, కురిచేటి శ్రీనివాసు, భూక్యా రంగా, అన్నం రామ్ రెడ్డి, రాచమల్ల రాము, మైనారిటీ నాయకులు అనీఫ్ ఎస్కే సాబీర్ సాబీర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి బండారు సుధాకర్ రూప తుమ్మల రాణి కట్టా కళ్యాణి దుమ్ముగూడెం మండలం నుండి లంకా శ్రీనివాసరావు శివ పిలక శ్రీనివాస్ రెడ్డి దర్శి సాంబశివరావు తదితరులు ఎంపీ పర్యటనలో పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన.


బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 5.యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో నిన్న ఉదయం 9 గంటలకి యాక్సిడెంట్లు లో పరమపదించిన బోగారం వెంకటయ్య గారు పార్థివ దేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు %జ చీ% రెడ్డి ఈ కార్యక్రమంలో భోగారం దాసు సుధాకర్ మాజీ సర్పంచ్ జీనుకల దానయ్య జక్కుల రోశయ్య బుర్ర మల్లేశం ఎండి దస్తగిరి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి పలువురు గ్రామస్తులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

# నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం ఆయనది...

- కష్టకాలంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలని కాపాడింది ఆయనే...
- వీరన్న విధేయతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలి...
- అమెరికా నుంచి మీడియా మిత్రులతో ఫోన్ లో మాట్లాడి ప్రకటన విడుదల చేసిన పరిమి శ్రీనివాస్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు భద్రాచలం మీడియా మిత్రులతో అమెరికా నుంచి ఫోన్ లో మాట్లాడి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గారని ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులని 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్క మాటతో తన సొంత నియోజకవర్గమైన ములుగు వదిలిపెట్టి భద్రాచలం వచ్చి పోటీచేసి పది రోజులలో ఎమ్మెల్యేగా గెలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సారథిగా కొనసాగి అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆయన గట్టిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ వాదాన్ని కాపాడడమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ వారి తరఫున బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని కాపాడిన గొప్ప గుణం ఆయనది. అటువంటి వ్యక్తి నమ్ముకున్నవారు మోసం చేయడం వల్ల కొన్ని అనివార్య కారణాలవల్ల భద్రాచలంలో ఓడిపోవడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాల ఎమ్మెల్సీలు వచ్చాయి కాబట్టి నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీనియర్ నాయకులు నీతి నిజాయితీ పరుడు పొదెం వీరయ్యనీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నుంచి తెలియజేశారు.

# మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోంది..

- మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తోంది.
- పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాలం వెళ్లదీస్తోన్న కాంగ్రెస్.
- మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలం.
- మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి.
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడు తోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తోందని, పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోన్నదని, మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందల మెక్కిందని, మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'పోస్టు కార్డు ఉద్యమాన్ని' ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీ కి పంపించనున్నారని , ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు నేడు అమలు చేస్తున్న పథకాలకు నక్కకు నాగలోకాని కి ఉన్న తేడా ఉందని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని, వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందన్నారు. ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని, మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా శక్తిని ఏకం చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్,మధు,సురేందర్,శ్రీను రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు గా, ప్రభుత్వ పాఠశాలలో



**మార్చ్ 06 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో డీఈఓ గా శ్రీరామ్, ఎంఈఓగా శ్వేత, హెచ్ఎంగా ప్రణీత్, పీఈటి గా నందు ఉపాధ్యాయులుగా మేఘన, హారిక పూజ వ్యవహరించారు. టీచర్లు గా మారిన వీరందరూ పాఠాలను చక్కగా చెప్పడం జరిగింది. ఆ తదుపరి కార్యక్రమంలో వారి అనుభవాలను వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, బాధ్యతలు తెలుసుకుంటారని, దీనివల్ల ఎంతో నేర్చుకుంటారని తెలియజేస్తూ పిల్లలు ఈరోజు బాగా చెప్పారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ ఉపాధ్యాయులు టి. బాలచందర్ , జే సంపత్ కుమార్ వి. కవిత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వి. గౌతమి,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయిబాబా అష్టమ వార్షిక మహోత్సవం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**బూర్గంపాడు మండలం, సారపాక లోని శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారక సాయిబాబా వారి మందిరంలో అష్టమ వార్షిక మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా కన్నులు పండుగ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము ,9 గంటలకు లక్ష్మీ గణపతి ,దత్త సాయి ,మన్యు సుప్త సహిత ఆయుష్య హోమము , నవగ్రహ ,లక్ష్మీ నారాయణ హోమము ,11:30 గంటలకు సాయిబాబా వారికి భక్తుల స్వహస్తాలతో పూలాభిషేక కార్యక్రమం ,మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి , అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు . సాయంత్రం ఐదున్నర గంటలకు మేళ తాళాలతో కోలాటాలతో ఎంతో ఆనందంగా బాబా వారి సారపాక పురవీధుల్లో రథోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సాయిబాబా పై నమ్మకంతో ఆలయంలో 11 ప్రదక్షిణాలు చేసి తమ న్యాయమైన కోరికలను ఒక చీటీ పై రాసి కోరికల డబ్బాలు వేసినచో అతి కొద్ది కాలంలో తమ కోరికలు తీరుతున్నాయని భక్తులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మందడి హనుమంతరావు, సింగమనేని విజయభాస్కర్ రావు, ఇండ్ల శ్రీనివాసరావు , అక్కర భాస్కరాచారి, కొత్తపల్లి సత్యనారాయణ, తీగల జీవన్ రెడ్డి ,కొడవటి రాంబాబు , రాట్నాల రామకృష్ణ, రామారావు, కృష్ణారావు, వేటగాని వెంకటేశ్వరరావు, మద్దాల గిరి మరియు భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రోజారాణికి అండగా వాసుపల్లి రూ.10 వేలు ఆర్థిక సాయం

- కూటమిదంతా ఫెయిల్యూర్ పాలన
- టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు తమదని చెప్పుకోవడం సిగ్గుచేటు
- దక్షిణ వైసీపీ సమన్వయకర్త గణేష్ కుమార్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 05 :** విశాఖ జిల్లా ఫైర్ బ్రాండ్ రోజాగా పిలవబడే వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా రాణి కి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. సోషల్ మీడియా లో జరగుతున్న దుష్ప్రచారంపై వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రోజారాణి తన గోడును వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి విన్నవించుకున్నారు. అశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నేతలపై కక్షపూరితంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారన్నారు. రోజా రాణిపై అనుచిత వ్యాఖ్యలతోపాటు, మహిళా అని చూడకుండా న్యూడ్ ఫోటోలు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న మైకంలో ఎవరైనా సరే నాయకులు మాట్లాడతారని, దానిని కక్షపూరితంగా వ్యవహరించి ఈ విధంగా దిగజారడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంలో అందరూ డబ్బులు ఉన్నవాళ్లే రారని, నాయకత్వ లక్షణాలు ఉన్నవాళ్లు ప్రజాసేవకే వస్తారన్నారు. నిజమైన ప్రజాసేవకే వచ్చిన తమ నేతలకు పార్టీతోపాటు తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లోనే
తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత మొదలయ్యిందో తేలిపోయిందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడానికి జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా గెలిచిన అభ్యర్థి కూడా తమ మద్దతు వల్లే గెలిచారని కూటమి నేతలు ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. అధికారం ఉందని ప్రజల పక్షాన నిలబడుతున్న వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు అరెస్టులకు పూనుకుంటున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ప్రజల సమస్యలు, సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకలబత్తుల ప్రసాద్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, భాను, సౌత్ యువజన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు, చింతకాయల వాసు, రామరాజు,చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ పునాదులు.




ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం పట్టుదలతో శ్రమించి చదువులలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వారి ఉన్నతమైన ఆలోచనలే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ అన్నారు. బుధవారం లక్ష్మీనగరం రేగుబల్లి 1 గిరిజన బాలికల పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై రేగుబల్లి 01,గౌరవరం, ముంగువాయి బాడువ, రేగుబల్లి 02, దుమ్ముగూడెం ఎస్టి వసతి గృహానికి చెందిన 8,9,10 తరగతులకు చెందిన 487 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మణెమ్మ మాట్లాడుతూ. గిరిజన సంక్షేమ శాఖలో విద్యను అభ్యసిస్తున్న 8 , 9 ,10 తరగతులకు చెందిన విద్యార్థులు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడాలనే వారి ఆలోచనలకు పదును పెట్టేందుకు ఐటిడిఎపిఓ బి రాహుల్ ప్రత్యేక చొరవ తీసుకొని కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారు భవిష్యత్తులో ఎలా స్థిరపడ్డారో వారి ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు ఆలోచనలను వారి నుండి అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యసాధన కోసం ఒక గోల్ పెట్టుకుని శ్రమించి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి, ఎస్సై వెంకటప్పయ్య, దుమ్ముగూడెం వైద్యాధికారి పుల్లారెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారలు, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడెంలో ఘనంగా పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**
సీనియర్ రాజకీయ వేత్త, విద్యాదాత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని డీసీసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, మైనారిటీ సెల్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహరావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోట్ల నాగేశ్వరావు వివాద రహిత రాజకీయ జీవితం తమకందరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన నాయకత్వంలో పని ముందుకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉందని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ జన్మదిన వేడుకల్లో ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లడి నరసింహారావు, ఎన్ఎస్ యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, వార్డ్ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరీబ్ పేట మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, యువజన కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, కళ్లెం నరసింహారావు, గుండా రవి, భూక్య గిరి ప్రసాద్, వినయ్, జయ ప్రకాష్, బీరెల్లి భద్రం, సాంగు యలద్రి, సాయి, రంజిత్ నాయుడు, ఈశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణప్రభుత్వం ఏర్పాటు చేసిన షమిం అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేసి మాదిగలకు అన్ని కులాలకు న్యాయం చేయాలి .

గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి.



**సి.కే న్యూస్ మార్చ్ 5 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని చెయ్యటం జరిగిందని తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉన్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, చిలుక రాజు మాదిగ ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి,ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ మండల నాయకులు డప్పు కళాకారులు
కొట్టే శంకర్ మాదిగ, కొంపాటి స్వామి, సంద్ర సందీప్, గంగారపు శ్రీధర్ మునిగాల శ్రీ పాల్, సింగారపు జనార్ధన్ బొడ్డు కమలాకర్ మాదిగ,పుట్ట నరేష్ మాది, గంగారపు అజిత్ మాదిగ, పులిపాక రాహుల్ మాదిగ, మాచర్ల పౌల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ ఎన్నిక.

**అధ్యక్ష కార్యదర్శులుగా.... విజ్జిగిరి రాజా కిరణ్, కొలిపాక నరసింహ స్వామి.**

**భద్రాచలంలో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ను బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. అసోసియేష అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శు లు మాట్లాడుతూ... ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబందించిన ముడిసకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ



సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి కావాలని సస్పెండ్ చేశారని అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం .



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న డి.మాధవి ( పి. హెచ్. వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం?లు గా పలు విభాగలయందు అటెండర్ గా పని చేస్తున్నది ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్డు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెళ్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ ఇచ్చానా ఇవ్వ లేదు కావాలి అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు 30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది . మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు . ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది .

# జోరుగా గుట్కా వ్యాపారం.!

- భువనగిరి గడ్డ.. గుట్కా కు అడ్డ.
- యేదేచ్ఛగా విక్రయాలు
- నిషేధం ఉత్తి మాటేనా....
- అధికారుల కే సవాలు విసురుతున్న గుట్కా రాయుళ్లు.
- అధికారులు కిరాణా షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ప్రజల విజ్ఞప్తి.
- పెడదారి పడుతున్న యువత

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 5.** భువనగిరి నియోజకవర్గం లో పలు మండలాలలో గుట్కా దందా జోరుగా సాగుతుంది. ఓవైపు మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్న, నియోజకవర్గంలో మాత్రం విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం సాగుతుంది. ఈ వ్యాపార వెనక కొందరు పడా బాబుల పాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. కర్ణాటక రాష్ట్రం నుండి హైదరాబాదుకు, అక్కడనుండి నియోజకవర్గంలోని మండల కేంద్రాలకు తరలించి స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసుకొని, తమకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకొని, గుట్టు చప్పుడు కాకుండా తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళలలో పాన్ షాప్లకు తరలించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.

అంబర్, కైని, పొగాకు ఉత్పత్తులు,ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా లభిస్తున్నాయి.చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అంబర్, గుట్కాల కు ఇతర, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. ఈ దందా కొద్దీ సంవత్సరాలుగా సాగుతుందని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి బానిసలై యువత అనారోగ్యం భారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. నిషేధిత అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

మరోవైపు గుట్కా దందాను నడిపిస్తున్న వ్యాపారులు ఏజెంట్లతో గ్రామాల్లోని కిరాణా షాపులకు సరఫరా చేస్తున్నట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా నిషేధిత సరుకు కు కాపలాగా మనుషులను ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని విస్తరింపజేసినట్టుగా తెలుస్తోంది. అనతికాలంలోనే సదర్ వ్యాపారులు ఈ వ్యాపారంతో రూ.కోట్లకు పడగలెత్తినట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడడం లేదని, పేద ప్రజలు, యువకులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు గుట్కా దందాను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

- మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి
- ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి
- ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ oదని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

# మహిళా న్యాయవాదుల ఉపన్యాస పోటీలు విజయవంతం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 05,**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వినింగ్ కమిటీ పిలుపు మేరకు 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నాడు విజయవంతం అయ్యాయి. కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాలులో జి.కె.అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన 30 మంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. గాదె సునంద స్వాగతం పలికిన ఈ పోటీలను రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కన్వినర్ చందాల శైలజ, రాష్ట్ర కో కన్వీనర్ వై.మంజులత ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ఎన్. ప్రతిభ కూడా పాల్గొన్న ఈ పోటీలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యురాలు అడపాల కస్తూరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆర్తి మక్కడ్ కు ప్రథమ, జి.నాగస్రవంతి కి ద్వితీయ, కె.ఆర్.వి. నీలవేణికి తృతీయ బహుమతులు లభించాయి. కాగా మొదటి మూడు స్థానాలతో సమాంతరంగా పోటీ పడిన ఎన్.ఉషారాణి, జి.శాంత, దాసరి కవిత, ఎం.సంధ్య లకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. లా విద్యార్థిని పి. శరణ్య, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లావణ్యలకు కూడా కన్సోలేషన్ బహుమతులు లభించాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.శివరాం ప్రసాద్, జిలా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. సత్యనారాయణ, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా నాయకులు పి.కిషన్ రావు, కె.పురుషోత్తం రావు, కె.పుల్లయ్య, ఆర్.రామారావు, డి.రవి కుమార్, జి.కాంతయ్య, , ఎం.డి.సాదిక్ పాషా తదితరులు విజేతలకు, అతిథులకు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ. రవి కుమార్, పి. రామారావు, టి.రమేష్ తదితరులు సహకరించారు. దాసరి కవిత వందన సమర్పణ చేసారు.

# పేదల ఇంటిస్థలాల క్రమబద్దీకరణ వేగవంతం చేయాలి






## ప్రజల నుండి పిర్యాదులు రాకుండా రెవిన్యూ సేవలు అందించాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి సీ కే న్యూస్** ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ఇంటిస్థలాల క్రమబద్దీకరణ పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లతో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, అర్జీల పరిష్కారం, గ్రామసభలు, వెబ్ ల్యాండు, ఇళ్ల స్థలాల రీ-వెరిఫికేషను, ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణ, రికార్డు రూంల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల వారీగా తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లను వారు నిర్వహిస్తున్న విధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కార్యాలయంనకు వచ్చే ధరఖాస్తులు, అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు ప్రజల నుండి పిర్యాదులు రాకుండా పనిచేయాలని, మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, మండల కార్యాలయాల నిర్వహణలో డిప్యూటీ తహశీల్దారులది కీలకభాద్యతఅని, వారు బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్దీకరణకు ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం గూర్చి ప్రజలకు తెలియజేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని, అర్హులైన వారందరూ ఈ పథకానికి ధరఖాస్తుచేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో తేది.15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన ఆధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళ్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. 150గజాల లోపు స్థలంలో ఇళు కట్టుకున్న పేదవారికి ఉచితంగా గాను, అంతకంటే ఎక్కువ స్థలం కలిగిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రుసుము వసూలు చేసి క్రమబద్దీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిబంధనల మేరకు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలనుండి ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని, దానిద్వారా పిర్యాదులు వస్తే విచారణ అనంతరం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి మాట్లాడుతూ రీ-సర్వే, గ్రామసభలలో వచ్చిన అర్జీలనన్నింటిని రెండు రోజులలో పరిష్కారం చేయాలని తెలిపారు. వెబ్ లాండులో మార్పులు కోసం వచ్చే ప్రతిపాదనలు సర్వేనంబరు, సబ్ డివిజను పూర్తి వివరాలతో పంపించాలన్నారు. వివాదాస్పద భూములు వివరాలు నమోదుచేయునపుడు మొత్తం సర్వేనంబరు కాకుండా సంబంధిత భాగం వివరాలు మాత్రమే నమోదుచేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ-వెరిఫికేషను, షెడ్యూలు కులాలవారికి పరిహారం చెల్లింపు, కోర్టు కేసులకు సంబందించి కౌంటర్లు దాఖలు చేయడం సంబంధిత పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వ్యవసాయేతర భూవినియోగం గుర్తించి నాలా పన్నులు వసూలుచేయాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి చౌకధరలదుకాణాలు, గొడౌన్లు, బియ్యం మిల్లులను తనిఖీచేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదుచేయాలని తెలిపారు. పత్రికలలో వచ్చిన వ్యతిరేకవార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికలను అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. రికార్డురూం లను సక్రమంగా నిర్వహించాలని, భద్రతకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్దీకరణకు సంబంధించి పూర్తి వివరాలకు, సందేహాల నివృత్తికై వారి మండల తహశీల్దారు కార్యాలయంలో ప్రజలు సంప్రదించాలని తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస. సుబ్బలక్ష్మి, బి.జె.ఆర్.యు.ఎస్.ఎస్. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.రమామణి, రెవిన్యూ డివిజినల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, కలెక్టరుకార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సెక్షను సూపరింటెండ్ంట్ లు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరు ఖరారు చేసిన పవన్ కళ్యాణ్

**విజయవాడ, మార్చి 5** శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారంలో ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. నిన్నటి వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగబాబు పేరు ప్రచారం కాగా, బుధవారం ఉదయం ఆయన రాజ్యసభ స్థానం కోసం చూస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ ప్రచారం ఊపందుకున్న సమయంలో జనసేన పార్టీ వదంతులకు చెక్ పెట్టింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరును పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. నాగబాబు ప్రస్తుతం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నుంచి సమాచారం వచ్చింది. దాంతో నాగబాబు నామినేషన్ కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పార్టీ కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ఆదేశించారని పి.హరిప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

# జగన్ ను క్షమిస్తున్నా...




**విజయవాడ, మార్చి 5** తమను ప్రతిపక్ష పార్టీగా గుర్తించి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. 11 నిమిషాలు అసెంబ్లీలో ఆందోళనకు దిగి నినాదాలు చేసి, గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించి సభ నుంచి వాకౌట్ చేయడం తెలిసిందే. ఈ క్రమం ఏపీ అసెంబ్లీలో బుధవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారని, ఆయనను తాను క్షమించేశానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష హోదాపై వైసీపీ ఎమ్మెల్యే జగన్, ఆ పార్టీ సభ్యులు నిరాధార ఆరోపణలు, ప్రకటనలు చేయడాన్ని స్పీకర్ తప్పుపట్టారు. బుధవారం సభలో అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష హోదాపై జగన్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టుల విచారణ పూర్తయ్యే వరకు వేచి చూద్దాం అనుకున్న. కానీ జగన్ సహా వైసీపీ సభ్యులు ప్రతిపక్ష హోదా తమకు దక్కకపోవడంపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. స్పీకర్ సీటుపై దురుద్దేశాన్ని ఆపాదించడం సభ నియమాల ఉల్లంఘన కిందకు వస్తుంది. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పే' అని అయ్యన్న పాత్రుడు అన్నారు.నిబంధనల ప్రకారం మొత్తం 175 మంది సభ్యులుండగా, 10 శాతం సీట్లు అంటే 18 స్థానాలు ఆ పార్టీ నెగ్గాల్సి ఉంటుందన్నారు. అలా కాని పక్షంలో ప్రతిపక్ష హోదా ఉండదని వైఎస్ జగన్ గతంలో అసెంబ్లీలో చెప్పారని అయ్యన్న పాత్రుడు గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తన వరకు వచ్చేసరికి నిబంధనలు తుంగలో తొక్కి, ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేసిన జగన్ ను క్షమించి వదిలేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది జూన్ 24న ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తూ, బెదిరింపులతో జగన్ తనకు లేఖ రాశారని, ఆపై హైకోర్టును సైతం ఆశ్రయించారని స్పీకర్ పేర్కొన్నారు. కోర్టులో సైతం పిటిషన్ విచారణకు తీసుకోవాలా వద్దా స్థితిలో ఉందని తెలిపారు.ప్రతిపక్ష హోదాపై వైసీపీ అధినేత జగన్ సహా ఆ పార్టీ నేతలు అసత్యాలు ప్రచారం సరికాదని స్పీకర్ అయ్యన్న పాత్రుడు హితవు పలికారు. తమ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతారని ప్రజలు సభ్యులను గెలిపిస్తారు. కానీ వైసీపీ సభ్యులు వీటిని పట్టించుకోకుండా, ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ సభ్యులు సభకు రాకపోతే వారి నియోజకవర్గాల సమస్యల్ని సభలో ఎవరు లేవనెత్తున్నారు. అందుకే వైసీపీ సభ్యులను సభకు వచ్చి, సమస్యలపై ప్రశ్నించాలని.. తమకు తోచిన సలహాలు, సూచనలు చేయాలని స్పీకర్ పిలుపునిచ్చారు. సభకు వచ్చి హుందాగా వ్యవహరించి తమ నియోజకవర్గం కోసం ప్రశ్నించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కల్పన ఆత్మహత్యకు కారణం ఏమిటీ...

**హైదరాబాద్, మార్చి 5** టాలీవుడ్ మ్యూజిక్ ఇండస్ట్రీ ఒక్కసారి షాక్‌కి గురయింది. ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యకు పాల్పడటం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ అయింది. బలవన్మరణానికి పాలు పడాల్సిన అవసరం ఆమెకు ఏం వచ్చింది? ఎందుకు ఈ పని చేశారు? అనే కారణాలు తెలియాల్సి ఉంది. నిజాంపేటలో కల్పన నివాసం ఉంటున్నారు. ఒక గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా తీసుకుని జీవిస్తున్నారు. ఆ విల్లాలో నిద్ర మాత్రలు మింగి ఆవిడ ఆత్మహత్యకు పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కల్పన అపస్మారక స్థితిలో ఉన్నారని తెలిసింది. ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.కల్పన ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో ఆమె భర్త చెన్నైలో ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. రెండు రోజులుగా విల్లా గేట్లు ఓపెన్ చేయకపోవడంతో అసోసియేషన్ సభ్యులకు సందేహం కలిగి ఆవిడకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదట. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాళ్ళు వచ్చి గేట్లు ఓపెన్ చేయగా... కల్పన అపస్మారక స్థితిలో ఉన్నారట.ప్రస్తుతం కల్పనకు వెంటిలేటర్ మీద వైద్యులు చికిత్స అందిస్తున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆవిడ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందట. కొన్ని గంటలు గడిస్తే గానీ ఏ విషయం చెప్పలేమని చెప్పారట. కల్పనా రాఘవేందర్ హైదరాబాద్ సిటీలో సెటిల్ అయినప్పటికీ ఆమె స్వస్థలం తమిళనాడు రాజధాని చెన్నై. చిన్నతనం నుంచి సంగీతం మీద ఆసక్తి ఉండేది. కర్ణాటిక్ మ్యూజిక్ నేర్చుకున్నారు. మలయాళ ఛానల్ ఏషియానెట్ నిర్వహించిన 'స్టార్ సింగర్' సీజన్ 5 విజేతగా నిలిచారు. ఆ షో 2010లో జరిగింది. దానికి 20 ఏళ్ళ ముందు నుంచి ఆవిడ పాటలు పాడుతున్నారు. తెలుగు 'బిగ్ బాస్' సీజన్ 1లో కూడా పార్టిసిపేట్ చేశారు. పలు సినిమాల్లో సూపర్ హిట్ సాంగ్స్ పాడారు. కల్పనను ఆస్పత్రికి తరలిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందులో ఆవిడ ఫేస్ చూసి ఆడియన్స్ షాక్ అవుతున్నారు. కల్పన ముఖం అంతలా మారిందేమిటి? అని ఆశ్చర్యపోతున్నారు. ఆవిడ త్వరగా కోలుకోవాలని పరిశ్రమ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు. కల్పన ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో విల్లాలో ఇతరులు ఎవరైనా ఉన్నారా? ఆవిడ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నారు? పోలీసులకు కల్పన ఆత్మహత్యకు పాల్పడిన సమాచారం ఎవరు అందించారు? అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ప్రాథమిక దర్యాప్తు జరుగుతోందని సమాచారం అందుతుంది. ఏది ఏమైనా ప్రజెంట్ ఆవిడ సూసైట్ అటెంప్ట్ న్యూస్ అందరికీ షాక్ అని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు.

# వరంగల్ కాంగ్రెస్ లో కుమ్ములాటలు

రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది?ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు.అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవి కట్టబెట్టింది.ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ



చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని..అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు

బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు.మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది. స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ ఇద్దరి మధ్య వర్గ పోరు ఎక్కడికి దారితీస్తుందోననే చర్చ నడుస్తోంది.

# ఏపీలో కూటమి దండయాత్ర...

**విజయవాడ, మార్చి 5,** ఏపీలో పట్టభద్రులు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. తాజాగా జరిగిన రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆలపాటి రాజా విజయం సాధించారు. ఉభయగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపొందారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ లోని ఐదు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను టిడిపి క్లీన్ స్వీప్ చేసినట్లు అయ్యింది. రెండేళ్ల కిందట తూర్పు, పశ్చిమ రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.2019లో అధికారంలోకి వచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటు తరువాత వచ్చిన అన్ని ఎన్నికల్లో సత్తా చాటింది. పంచాయితీ, ప్రాదేశిక, మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధించింది. ఇక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్న రీతిలో విశ్లేషణలు నడిచాయి. ఇటువంటి తరుణంలో 2023 మార్చిలో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టుగా మారాయి. ఏకకాలంలో 3 పట్టభద్రుల ఎమ్మెల్సీ సీట్లను టిడిపి కైవసం చేసుకుంది. జగన్మోహన్ రెడ్డికి కీలకమైన రాయలసీమలో సైతం సత్తా చాటింది తెలుగుదేశం పార్టీ. అప్పటివరకు ఉన్న రాజకీయ సమీకరణలను మార్చేసింది ఆ ఎన్నిక. దాంతోపాటు ఎమ్మెల్యే కోట కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఒక ఎమ్మెల్సీ ని సాధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేసింది తెలుగుదేశం. ఒక విధంగా చెప్పాలంటే అక్కడి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అయ్యింది. 2023 మార్చిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించింది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానం నుంచి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ఘనవిజయం సాధించారు. అలాగే పశ్చిమ రాయలసీమ స్థానం నుంచి టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విజయం సాధించారు.



కడప,అనంతపురం, కర్నూలు జిల్లాలకు కలుపుతూ రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం ఉంది. అప్పట్లో ఇక్కడ నుంచి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలుపొందారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కంచర్ల శ్రీకాంత్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలో విస్తరించి ఉంది ఈ నియోజకవర్గం. అదే సమయంలో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో ఉన్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ నుంచి టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలిచారు. తాజాగా ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానం.. కృష్ణా- గుంటూరు జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల నియోజకవర్గాన్ని సైతం టిడిపి అభ్యర్థులు సొంతం చేసుకున్నారు. దీంతో రాష్ట్రంలో ఉన్న ఐదు పట్టభద్రుల స్థానాలు టీడీపీ ఖాతాలో పడినట్టే. సాధారణంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో కేవలం.. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి ఓట్లు ఉంటాయి. అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పట్టభద్రులు తెలుగుదేశం పార్టీకి ఏకపక్షంగా మద్దతు తెలిపినట్టే. ఈ ఐదు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో ఉమ్మడి 13 జిల్లాలు ఉన్నాయి. అన్ని జిల్లాల్లోని పట్టభద్రులు తెలుగుదేశం అభ్యర్థులకు జై కొట్టడం నిజంగా విశేషమే.

# ఏపీకి మళ్లీ మోడీ...

**విజయవాడ, మార్చి 5,** :ఏపీ విషయంలో ఉదారంగా వ్యవహరిస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీకి ప్రత్యేక నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నారు. గతంలో విశాఖకు వచ్చి లక్షల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం రైల్వే జోన్ కు శంకుస్థాపన చేశారు. అయితే ప్రధాని మరోసారి ఏపీకి వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. ఈనెల రెండో వారంలో ప్రధాని మోదీ ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. జనవరిలో విశాఖలో ప్రధాని మోదీ పర్యటించారు. రెండు నెలల తిరగకముందే.. మరోసారి ఏపీకి ప్రధాని వస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.కృష్ణా జిల్లా నాగాయలంక మండలం గొల్లలమోదలో నిర్మించ తలపెట్టిన రక్షణ శాఖకు చెందిన క్షిపణీ పరీక్ష కేంద్రానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. రక్షణ శాఖలో కీలకమైన క్షిపణి వ్యవస్థకు మోడీ సర్కార్ అత్యంత ప్రాధాన్యమిస్తూ వస్తోంది. ఈ క్రమంలో గత టిడిపి హయాంలోనే నాగాయలంకలోని గుల్లలమోదను ఎంపిక చేశారు. సమీపంలోనే తీరం ఉండడం.. భూమ్యాకర్షణ శక్తి కూడా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దీనిని ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది.ఈ ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు కోసం డిఆర్డి 15 వేల కోట్ల నుంచి 20వేల కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశం కనిపిస్తోంది. ఇక్కడ క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అనుకూలమని 2011లోనే తేలింది. 2017లో భూ కేటాయింపులు జరిగినా.. మిగతా పనులు నిలిచాయి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం చర్చించింది. శంకుస్థాపనకు తానే వస్తానని మోడీ స్వయంగా అంగీకరించారు. కానీ ఎందుకో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో సానుకూలత చూపింది. దీంతో ప్రధాని మోడీ సైతం శంకుస్థాపనకు సిద్ధపడ్డారు. అదే విషయంపై కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వపరంగా ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు అవుతోంది.



ఇప్పటికే విశాఖ జిల్లాలో 2 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. ప్రత్యేక రైల్వే జోన్ కు సైతం శంకుస్థాపన చేసి ఏపీ పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అయితే గత రెండుసార్లు కంటే ఈసారి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు ఏపీకి. ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతోనే ప్రాధాన్యత ఇస్తున్నట్లు గెలుస్తోంది. అయితే మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విషయంలో పెదవి విరుస్తున్నాయి. కేవలం ఏపీకి మాత్రమే ప్రాధాన్యం ఇస్తుండడాన్ని ప్రశ్నిస్తున్నాయి

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ఉక్రెయిన్ సంక్షోభం : యుద్ధం ముసుగులో దోపిడీ కథ!

ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితి దయనీయంగా మారింది. దేశం యుద్ధభూమిగా మారిపోయింది, ప్రజలు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. మౌలిక వసతుల ధ్వంసం, నిరాశ్రయులుగా మారిన ప్రజలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం.. ఇవన్నీ ఉక్రెయిన్ సంక్షోభానికి అద్దం పడుతున్న అంశాలు. యుద్ధం వలన దేశం నష్టపోయినదానికంటే ఎక్కువగా విదేశీ శక్తులపై ఆధారపడే పరిస్థితిలోకి దిగజారింది.

**అమెరికా పెట్టుబడులు.. ఉక్రెయిన్ ఆర్థిక స్వాతంత్ర్యంపై ముప్పు**

యుద్ధం కారణంగా ఉక్రెయిన్ భారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించాయి. అయితే ఇది ఉచిత సాయమా? అసలు ఉక్రెయిన్ భవిష్యత్తు కోసం ఆ దేశాలను అడ్డుకోవటానికి అమెరికా నిజంగా కృషి చేస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను, సహజ వనరులను తక్కువ ధరకే విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు తమ పెట్టుబడులకు బదులుగా ఉక్రెయిన్ ఖనిజాలపై హక్కులు సాధిస్తున్నాయి. భవిష్యత్తులో ఉక్రెయిన్ తన సైనిక సహకారాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది ఆ దేశ భద్రతా వైపునా మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉంది.

**రష్యా ముప్పు ఇంకా తీరలేదు**

రష్యా నుంచి ఉక్రెయిన్‌కి ముప్పు ఇంకా తగ్గలేదు. భూభాగాలను ఆక్రమించుకోవడం, ఉక్రెయిన్‌పై ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి రష్యా నిరంతరం కృషి చేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులు తాము కోరుకున్నదాన్ని తీసుకుని వెళ్ళిన తర్వాత ఉక్రెయిన్ మరింత అసహాయ స్థితిలో చిక్కుకునే అవకాశముంది. అప్పటివరకు తాము సహాయం చేస్తున్నట్లు కనిపించినా, ఆ తర్వాత ఉక్రెయిన్‌ను పూర్తిగా విడిచిపెట్టే అవకాశాన్ని కొట్టిపారేయలేము.

**కొనసాగుతున్న యుద్ధాలు.. ఇతర దేశాలకు గుణపాఠం**

ఉక్రెయిన్ పరిస్థితి ప్రపంచ దేశాలకు ఒక గుణపాఠంగా మారాలి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, స్వలాభాల కోసం పెద్ద దేశాలు ఇతర చిన్న దేశాలను తమ ఆటలోకి లాగుతూ, వారిని వినాశనపు దారిలో నడిపిస్తున్నాయి. ఉక్రెయిన్‌తో జరిగినది, భవిష్యత్తులో మరే దేశానికైనా జరిగే ప్రమాదాన్ని సూచిస్తుంది. అంతర్జాతీయ రాజకీయాల్లో స్వతంత్రంగా వ్యవహరించకపోతే, విదేశీ ఆధీనతలోకి వెళ్లిపోతే, తీరని నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని ఈ ఉదంతం స్పష్టంగా తెలియజేస్తుంది.

ప్రపంచ దేశాలు ఈ పరిస్థితిని గమనించి, తమ భద్రత, ఆర్థిక స్వావలంబనపై దృష్టి పెట్టాలి. యుద్ధాల వల్ల ఆర్థికంగా, రాజకీయంగా దేశాలు క్షీణించి, ఇతర దేశాల ఆధీనంలోకి వెళ్లే ప్రమాదం పెరుగుతోంది. ఉక్రెయిన్ గుణపాఠం ద్వారా ఇతర దేశాలు తమ భవిష్యత్తు కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి. లేకపోతే, మరో దేశం కూడా ఉక్రెయిన్ తరహా భవితవ్యాన్ని ఎదుర్కొవలసిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలు రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ నూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

## కాల్విన్ క్లీన్ లోదుస్తుల లో దిశా పటానీ స్టన్స్



# డిస్కషన్ అంతా అనుపమ బ్లౌజ్ గురించే!



అనుపమ పరమేశ్వరన్.. అతి తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది ఈ మలయాళ కుట్టి. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకుంది. వరుసగా చిత్రాలు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తోంది. ఇటీవల స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో కలిసి టిల్లు స్క్వేర్ తో వచ్చి సూపర్ హిట్ కొట్టేసింది. ఆ మూవీలో లిల్లీ పాత్రలో కనిపించి తన కెమిస్ట్రీ, యాక్టింగ్ తో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో అనుపమ పరమేశ్వరన్ పై విపరీతంగా ట్రోల్స్ వచ్చాయి. బోల్డ్ రోల్ ఎందుకు చేసిందన్న ప్రశ్నలతో తెగ ట్రోల్ చేశారు నెటిజన్లు. చివరకు బాగా ఫీలై ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరుకాలేదు. ఇక మూవీ రిలీజ్ అయ్యాక.. ఆమె యాక్టింగ్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. సినిమాలో మొదట్లో రొమాన్స్ డోస్ కాస్త ఎక్కువే ఉన్నప్పటికీ.. క్రమంగా తనలోని షేడ్స్ తో అలరించింది అనుపమ. ఇప్పటికే చేతి నిండా ప్రాజెక్టులతో ఉన్న అనుపమకు ఈ సినిమా మరింత ఊపునిచ్చింది. ఇకపై క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గ్లామర్ షో చేయడానికి సిద్ధం అన్నట్లు హింట్ ఇచ్చింది. కొన్ని నెలలుగా సరైన హిట్ లేని అమ్మడులో ఈ మూవీ మంచి జోష్ నింపింది. ప్రస్తుతం ప్రవీణ్ కండ్రేగులతో కలిసి పరదా చిత్రానికి గాను వర్క్ చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ సినిమాల్లో నటిస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ దూసుకుపోతోంది. ఓ వైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో కూడా తన అభిమానులతో ఎప్పుడూ టచ్ లో ఉంటోంది. మోడ్రన్ తో పాటు ట్రెడిషనల్ ఔట్ ఫిట్స్ లో గ్లామర్ షో చేస్తుంటోంది. రకరకాల చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది. ఇటీవల టిల్లు స్క్వేర్ ప్రెస్ మీట్ లో కిటికీల జాకెట్ ఉన్న చీరలో మెరిసి.. ఆ రోజు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచింది అనుపమ. ఇప్పుడు మరో ట్రెండీ శారీలో దిగిన పిక్స్ షేర్ చేసింది. నెట్టెడ్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ తో అదిరిపోయే పోజులు ఇచ్చింది అనుపమ. కొంటెగా చూస్తూ ఆకట్టుకుంటోంది. క్రేజీ శారీలో వయ్యారాలు ఒలకబోసింది. ప్రస్తుతం అనుపమ పిక్స్ కు కుర్రాళ్లంతా ఫ్రీజ్ అయిపోతున్నారు. బ్లౌజ్ అదిరిపోయిందని అమ్మాయిలు కూడా కామెంట్లు పెడుతున్నారు. నెటిజన్లంతా అనుపమ.. బ్లౌజ్ కోసమే మాట్లాడుకుంటున్నారు. మొత్తానికి అనుపమ ట్రెండ్ బాగా ఫాలో అవుతుందిగా!!

## సాధారణ శైలిలో కేతిక యొక్క అద్భుతమైన స్నాప్‌షాట్‌లు



## శ్రీలీలను భాగ్య శ్రీ బోర్సే పక్కకు నెట్టేసిందా?



తెలుగు అమ్మాయి శ్రీలీల కెరీర్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుంది. నటిగా మంచి గుర్తింపును సంపాదించుకుంది. యువతలో క్రేజీ బ్యూటీగానూ పాపులర్ అయింది. కానీ అమ్మడి టాలీవుడ్ కెరీర్ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. ఫెయిల్యూర్స్ తో పాటు అమ్మడికి సక్సెస్ లు ఉన్నాయి. కానీ అవకాశాలు మాత్రం ఆశించిన విధంగా రాలేదు అన్నది వాస్తవం. ఈ విషయంలో శ్రీలీలను భాగ్య శ్రీ బోర్సే పక్కకు నెట్టేస్తుందా? అన్న అనుమానాలు తెరపైకి వస్తున్నాయి.

'మిస్టర్ బచ్చన్' తో భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డిజాస్టర్ అయింది. కానీ ప్రస్తుతం అమ్మడి లైనప్ లో ఉన్న జాబితా చూస్తే స్టన్ అవ్వాల్సిందే . ఒక్క క్షణం ఆలోచిస్తే ఈ ఛాన్సులన్నీ శ్రీలీలకు ఎందుకు రాలేదు? అనిపిస్తుంది. ప్రస్తుతం భాగ్య శ్రీ బోర్సే విజయ్ దేవరకొండకు జోడీగా 'కింగ్ డమ్' లో నటిస్తోంది. అలాగే కోలీవుడ్ లో దుల్కర్ సల్మాన్ సరసన 'కాంత'లోనూ నటిస్తోంది.సూర్య కథనాయకుడిగా వెంకీ అట్లూరి చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా ఎంపికైంది. ఇక ఎనర్జిటిక్ స్టార్ రామ్ కొత్త చిత్రంలో సైతం భాగ్యనే నటిస్తోంది. మరోవైపు ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించాల్సిన ప్రాజెక్ట్ కు భాగ్య శ్రీ బోర్సేనే ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఇవన్నీ కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్ లే. ఒకేసారి ఇన్ని పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశం అంటే చిన్న విషయం కాదు.ఆ పరంగా భాగ్య శ్రీ నక్క తోక తొక్కినట్లే. అయితే వీటిలో కొన్ని అవకాశాలు శ్రీలీలకు రావాల్సినవి భాగ్య శ్రీకి వచ్చాయి? అన్నది ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తోన్న మాట. కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లో శ్రీలీల ముందుకు వస్తుందా? రాదా? అన్న సందేహంలో దర్శక, నిర్మాతలు భాగ్య శ్రీని తీసుకున్నట్లు వినిపిస్తుంది.